దైవ దర్శనం

అసలైన దైవరహస్యాలు తెలుసుకోకుండా రోజూ దైవప్రార్థనచేస్తే ఫలితం లేకపోగా మానినరోజున కీడు కలుగుతుంది. దైవాన్ని పొందిన వారెందరో వారి ప్రియశిష్యులకు చెప్పిన అనేక దైవరహస్యాలు దైవదర్శిని పుస్తకంలో ఉన్నాయి. ఇవి తెలుసుకొని మీ భక్తిశ్రమలకు తగ్గ ఫలితాలతో మీ బాధల నిముక్తి పొందండి. మూర్తిరచన. ధర రూ 10/- పోస్టేజ్ రూ 2/- దేశసేవ. పలూరు-2 అందరికు ఫ్రీగా మీకోపుస్తకం వి.పి. పోస్టులో వచ్చును.

ఉదయం

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

సంపుటము 62 సంచిక 214 పుటలు 4 వెల : 25 పైసలు

5-11-1975

THE ANDHRAPATRIKA

Regd. H / VJ. NO. 49

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

32/289

అందమైన వజ్రములు
స్వ గుణీకృతమైన
ఆనంద మిచ్చే బహుమతి...
అది మంచిదై వుండాలి
పైగా మీరే నువ్వడిగింది
శ్రేష్ఠమైన వజ్రములకు
పేరు పొందిన
భూ పాలుల్ & కంపెనీ
నగలు చేయువారు, రత్నపు జౌరులు, మద్రాస్-3.

బంగ్లాదేశ్ సైనిక నాయకత్వంలో పెద్ద మార్పు : ప్రధాన సైనికాధికారిగా ముషారిఫ్ నియామకం

ఢాకా, నవంబరు 4 : బంగ్లాదేశ్ సైనిక నాయకత్వంలో పెద్ద మార్పులు జరిగినట్లు, బంగ్లాదేశ్ రేడియో నేడు ప్రకటించింది.

బ్రిగేడియర్ ఖాలిద్ ముషారఫ్ సైనిక దళాల ప్రధానాధికారిగా నియమించబడినట్లు, ఢాకా నుండి ప్రకటన జారీ అయిందని రేడియో భాష్యం తెలిపింది. ఢాకా నేటి వార్త 11 గంటలకు వెల్లడించింది. బ్రిగేడియర్ ముషారఫ్‌ను మేజర్ జనరల్‌గా ప్రమోట్ చేశారు. ముషారఫ్ దూరప్రసారం నవంబరు 3 నుండి అమలులోకి వస్తుంది. అప్పటి వరకు సైనిక దళాల ప్రధానాధికారిగా ఉన్న మేజర్ జనరల్ జియా ఉర్‌రహమాన్ ఆ పదవికి రాజీనామా యిచ్చినట్లు కూడా రేడియో వివరించింది. రేడియో ప్రకటన బెంగాలీ, ఆంగ్ల భాషల్లో వేగవేగ ప్రసారమయింది. బంగ్లాదేశ్ అంతటా సంభవించిన పరిణామాల గురించి, ముఖ్యంగా సైనిక నాయకత్వంలో మార్పుల గురించి బంగ్లాదేశ్ రేడియో గత రెండు రోజుల్లో ఒకటిరెండు సార్లు ప్రస్తావించింది.

1971లో పాకిస్తాన్ సైన్యం బంగ్లాదేశ్‌లో అరాచకత్వాలు జరిపిన సమయంలో మేజర్ జనరల్ ముషారఫ్ పాకిస్తాన్ సైన్యంలో మేజర్ హోదాలో ఉన్నారు. తరువాత పాకిస్తాన్ సైన్యంపై ఎదురుకాగి ఆఫుగంజ్ వద్ద బంగ్లాదేశ్ సైన్యానికి నాయకత్వం వహించి, పాక్ సేనపై పోరాటం సాగించారు.

అప్పుడు జరిగిన పోరాటంలో కొన్నిసార్లు బ్రిగేడియర్ మొషారఫ్‌కు తలపై గాయాలు తగిలాయి.

బంగ్లా విమోచన సమయంలోనో, అంతకు కొంచెం ముందో ఆయనకు కల్నల్ హోదా లభించింది. ఆయనను 1973లో బ్రిగేడియర్‌గా ప్రమోట్ చేశారు.

అధికారంకోసం పెనుగులాట

కలకత్తా, నవంబరు 4 : బంగ్లాదేశ్‌లో నిన్న హఠాత్పరిణామాలు సంభవించిన తరువాత బయట ప్రపంచంలో సంబంధాలు తెగిపోయి ఉన్న ఆ దేశంలో అధికారం కోసరం చడీచప్పుడు కాకుండా పెనుగులాట సాగుతున్నట్లు కనిపిస్తోంది.

బంగ్లాదేశ్ వ్యవహారాల గురించి క్షుణ్ణంగా తెలిసిన వర్గాలవారు ఆ దేశంలో అధికారం కోసరం ఉన్నత సైనిక వర్గాలలో జరుగుతున్న పెనుగులాట గురించి ఇప్పుడే ఏమీ చెప్పలేమని అంటున్నారు.

నేడు రెండవ రోజున కూడా సత్రమంగా పత్రాలు నిలిచాయి. బంగ్లాదేశ్ నుండి సరిహద్దు దాటి పశ్చిమబెంగాలులో ప్రవేశిస్తున్నారని రాష్ట్రప్రభుత్వ ప్రతినిధి తెలిపారు. రెండు దేశాల మధ్య నడిచే సార్వజనిక రవాణాలు కూడా యథా ప్రకారం ఎలుగుతున్నట్లు అధికార వర్గాలవారు తెలిపారు.

ఢాకావీధులు ఎగిరే భారత విమానాలకు ఢాకా విమానాశ్రయం కంట్రోలు నుండి అనుమతి సంపాదించటం కష్టం కావటం లేదని కూడా అధికార ప్రతినిధి తెలిపారు.

పశ్చిమబెంగాలు— బంగ్లాదేశ్ సరిహద్దు వద్ద ఏమయినా జాగ్రత్త చర్యలు తీసుకున్నారా అని అడుగగా అటువంటి అవసరం రాలేదని అధికార ప్రతినిధి అన్నారు.

ఢిల్లీ అభిజ్ఞవర్గాల వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 4 : బంగ్లాదేశ్‌లో నూతన పరిణామాలు సంభవించి 36 గంటలు గడిచినప్పటికీ నేటి పాయంత్రం సమయంలో పరిస్థితి అస్పష్టంగా తెలియటం లేదని ఢిల్లీలో అభిజ్ఞ వర్గాలవారు పేర్కొంటున్నారు.

బంగ్లాదేశ్‌లో సైన్యంలోని సీనియర్ అధికారులకు ప్రభుత్వంలోని అధికారులకు మధ్య ఏదో రకమయిన పర్చులు సాగుతున్నాయని అయితే ఆ పర్చులు దేనికి సంబంధించినవో తెలియటంలేదని అభిజ్ఞవర్గాలవారు పేర్కొంటున్నారు.

అమ్ము 15న షేక్‌ముజీబ్ హత్యజరిగి ఖాందాకర్ ముష్తాక్ అహ్మద్ అధ్యక్షుడుగా ప్రభుత్వం ఏర్పాటుచేసిన రోజుకు రెండు రోజుల తరువాత సైనిక అధికారులపై యూనిటీయర్ సైనిక అధికారులపై యూనిటీయర్‌అధికారులు ఏవోచర్యలు తీసుకున్నట్లు తెలుస్తున్నది.

బంగ్లాదేశ్‌లో ప్రభుత్వం మారినట్లు భారత ప్రభుత్వానికి సమాచారం అందిందా అని ప్రశ్నించగా ఖచ్చితమైన సమాచారం ఏదీ అందలేదు అని అభిజ్ఞ వర్గాలవారు తెలిపారు.

ఢాకాలోని భారత దౌత్య కార్యాలయంలో భారత ప్రభుత్వం నిన్న, నేడు సంభాషించింది. అయితే ఢాకాలో ఏయిరుగుర్లుంటే ఖచ్చితంగా తెలియటంలేదు.

ఢాకా ప్రకటనంతగా ఉన్నట్లు కనిపిస్తున్నప్పటికీ, ఆ నగరంలో అనధికారికమైన కర్ఫ్యూ సాగుతోందనీ రోడ్లపై రాకపోకలను తనిఖీ చేస్తున్నారనీ చెలిపోన్‌లో సహా కొన్ని కమ్యూనికేషన్ లైన్లాలు పని చేయటంలేదనీతెలుస్తున్నది.

బంగ్లాదేశ్‌లో పరిస్థితి గురించి తగినంత సమాచారం అందక పోవటం చేత ఢిల్లీలో అధికార వర్గాలవారు అక్కడి పరిస్థితి గురించి ఏమీవంటి వ్యాఖ్యానం చేయటంలేదు.

నేడు రెండవ రోజున కూడా ఢాకా విమానాశ్రయం మూసివేసి వుండటం, టెలికమ్యూనికేషన్లు నిర్వహించటం వలన రెండవ రోజున కూడా బయటి ప్రపంచంలో బంగ్లాదేశ్‌కు సంబంధాలు తెగిపోయి వున్నాయి.

(మిగతా 3 వ పేజీలో)



సరిహద్దు సంఘటనలపై చైనా అసత్యారోపణలు : భారత్ ఖండన

పెకింగ్, నవంబరు 4 : నవ అక్టోబరు 20 వ తేదీన భారత్ సరిహద్దులో భారత గస్తీ సైనికులపై జరిగిన దాడి గురించి చైనా ప్రభుత్వం అధికారయుతంగా చేసిన ప్రకటనలో అంశాలను ఇక్కడి భారత రాయబార కార్యాలయం నిరాకరించింది.

చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ప్రకటనకు భారత రాయబార కార్యాలయం ప్రతినిధి సమాధానమిస్తూ, గత నెల 20 వ తేదీన భారత్, టిబెట్‌ల మధ్య గల సరిహద్దులో తులుంగ్‌కు దక్షిణంగా 500 మీటర్ల దూరంలో కాల్పుల సంఘటన జరిగిందని, ఈ ప్రదేశం ఖచ్చితంగా భారత భూభాగంలోనే వున్నదని చెప్పారు.

భారత ప్రభుత్వం ప్రకటనను చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ నిరాకరిస్తూ, లోగడ 1959 నవంబరు 7వ తేదీన తులుంగ్‌వద్ద స్థిరీకరించబడిన 'అదీనరేఖ' ఇప్పుడు భారత సైనికులు దాటి వచ్చారని ఆరోపించింది.

"చైనా సైనికులే భారత భూభాగంలో చొరబడ్డారు. పైగా చైనా తెప్పించిన కొత్త వాదనవల్ల తులుంగ్ సరిహద్దు సమస్యపై చైనా సైతిక మారినట్లు భావించవలసి వుంటుంది." అని భారత రాయబార కార్యాలయం ప్రతినిధి అన్నారు.

ఎలాంటి కవ్వింపు చర్యలు లేకుండానే, అనుచితంగా చైనా సైనికులు దొంగచాటుగా దాడిచేసి నలుగురు భారత సైనికులను కాల్చివేశారని, అక్టోబరు 22 వ తేదీన భారత ప్రభుత్వం చైనాకు తీవ్ర నిరసన తెలిపిందని అయన అన్నారు.

తూర్పురైల్వేలో శక్తిఘర్‌వద్ద రైలు ప్రమాదం : 44 మందికి గాయాలు

కలకత్తా, నవంబరు 4 : ఎనిమిదిరోజుల క్రితం 83 కిలోమీటర్ల దూరంలోని బుర్దవాన్ జిల్లా, శక్తిఘర్ వద్ద యూ టదయం జరిగిన ఒక రైలు ప్రమాదంలో కనీసం 44మంది గాయపడ్డారు. వారిలో 29 మంది తీవ్రంగా గాయపడ్డారని నేడిక్కడ తూర్పు రైల్వే వర్గాలవారు, పి. టి. ఐ తెలియ చేశారు.

311 అప్, నీల్డా—సమస్తిపూర్ పాసెంజరు, బుర్దవాన్—హావురాకార్డ్‌లైన్, లోకల్ రైలు, యూ ప్రమాదానికి గురిఅయినవి. లోకల్ రైలుకు చెందిన బోగీ ఒకటి పట్టాలు తప్పి, బోల్తాపడిపోయింది. ప్రమాదం ఫలితంగా మెయిన్ లైను, కాస్డ్‌నెక్షన్ లలో రైళ్ళ రాకపోకలకుఅంతరాయం కలిగింది.

గాయపడినవారిలో 14 మంది బుర్దవాన్ ఆసుపత్రికి చాలా తీవ్రంగా తరలించారు. మరో పదిమందిని, శక్తిఘర్‌లో ఒక ఆసుపత్రిలో చేర్చారు.

తూర్పు రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ భ. ద. సైదాబాద్ లతర అధికారులూ ప్రమాద స్థలానికి వెళ్ళారు. వైద్య పరికరాల వ్యాను ఒకటి, సహాయపు రైలు బండి ఒకటి కూడా సంపబడినవి.

త్రిశూలి ప్రాజెక్టు నేపాల్‌కు అప్పగింత

ఖట్మండు, నవంబరు 4 : భారత నేపాల్‌లు సంయుక్తంగా నిర్మించిన త్రిశూలీ జలవిద్యుచ్ఛక్తి ప్రాజెక్టును నేపాల్‌కు అప్పగించటం జరిగింది.

నేపాల్ రాజధాని ఖట్మండుకు అన్నిటికంటే దగ్గరగావున్న పెద్ద నది యీ త్రిశూలి నది. ఖట్మండూ విద్యుచ్ఛక్తి అవసరాలను, అక్కడి పరిశ్రమలకు కావలసినవసరాలను యీ ప్రాజెక్టు తీర్చగలదు.

ఈ అప్పగింత కార్యక్రమానికిగాను జరిగిన సభలో, ప్రాజెక్టునిర్మాణములో పనిచేస్తున్న వందిన ఒడుదుడుకులను వివరించారు.

భారీవర్షాలవల్ల రెండుజిల్లాల్లో తొమ్మిదిమంది దుర్మరణం

హైదరాబాదు, నవంబర్ 4: భారీ వర్షాలు మూలంగా గత నాలుగు రోజుల్లో అనంతపురం జిల్లాలో అందుగురు, నల్గొండ జిల్లాలో నల్గురు మరణించారని రాష్ట్ర పోలీసుప్రధాన కార్యాలయానికి వార్తలు అందాయి.

అనంతపురం జిల్లాలోని గొట్టూరు గ్రామంలో నిన్నరాత్రి భారీ వర్షం మూలంగా ఒక ఇంటిగోడ ప్రక్కయింటి పీదకు కూలిపోవడంతో ప్రక్కయింటిలో నిద్రపోతున్న ఒక కుటుంబంలోని అయిదుగురు మరణించారు.అయింటిలోమొత్తంఆరుగురు వున్నారు. వారిలో తల్లీ, నల్గురు పిల్లలు దుర్మరణం పాలయ్యారు. ఇంటియజమాని గాయపడ్డాడు. అతడిని ధర్మవరం ఆసుపత్రిలో చేర్చారు.

—:o:—

పూనాలో పాతికేళ్ళ ఆత్మహత్య

పూనా, నవంబరు 4 : ఇక్కడ టెల్స్ అప్ ఇండియా న్యూస్ సర్వీసులో సీనియర్ స్టాఫ్ రిపోర్టరుగా పనిచేస్తున్న శ్రీ బి. కె. వైద్య నిన్న రాత్రి తన ఇంటిలో మరణించారు. ఈయన వయస్సు 53 సంవత్సరాలు.

శ్రీ వైద్య ఆత్మహత్య చేసుకున్నట్లు అనుమానించబడుతున్నదని పోలీసులుచెప్పారు. ఆయన మృత దేహాన్ని పోస్టుమార్టమ్‌కోసం సాసూన్ ఆసుపత్రికి పంపారు.

—:o:—

మనప్పాడ్ నుంచి తెప్పలో వెళ్లిన జాలర్ల అంతు చిక్కనిస్థితి

మద్రాసు, నవంబరు 4 : తిరునల్వేలి జిల్లా మనప్పాడ్ గ్రామంనుంచి అక్టోబరు 27న సముద్రంపై ఒక తెప్పలో బయలుదేరి వెళ్లిన 7 గురు జాలర్లు జాడ తెలియకుండా పోయిన దరిమిలా, ఐ. ఎ. ఎస్. విమానంనుంచి ఒకటి 4 గంటలపాటు నిన్న గాలింపు జరిగిన మీదట, దానివలన ఫలితం శూన్యం అయింది. వారి అంతు చిక్కలేదు. ఈ విషయం ఇక్కడ తమిళనాడు ప్రభుత్వానికి తెలియవచ్చింది.

తరలో మహారాష్ట్రలో మరో 140 మెగావాట్ల విద్యుదుత్పత్తి ప్రారంభం

బొంబాయి, నవంబరు 4 : కోయనా ప్రాజెక్టు మూడవ దశలో 80 మెగావాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తిచేసే రెండవ యూనిట్ ఈనెలలోనూ, రు. 19.52 కోట్లు ఖర్చుతో నిర్మిస్తున్న 60 మెగావాట్ల వైతరణి జలవిద్యుచ్ఛక్తి ప్రాజెక్టు వచ్చే నెలలోనూ విద్యుదుత్పత్తి ప్రారంభిస్తాయి.

రాష్ట్రంలో ధర్మల్, జల విద్యుచ్ఛక్తి పథకాల ప్రగతిని సమీక్షించేందుకు ఏర్పాటైన రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు ప్రతినిధులు, ఇందులకు సంబంధించిన రాష్ట్ర ప్రభుత్వ శాఖల ప్రతినిధుల సమావేశంలో ఈ విషయం తెల్పబడింది.

ఫ్రాంకో పరిస్థితి విషమం

మాడ్రిడ్, నవంబరు 4 స్పెయిన్ నియంత జనరల్ ఫ్రాంకో ఆరోగ్య పరిస్థితి విషమించింది. ఈయన వయస్సు 82 సంవత్సరాలు. నిన్నరాత్రి ఫ్రాంకోకు శస్త్రచికిత్స జరిగింది. ఎరిస్థితి విషమంగా వున్నదని వైద్యులు ప్రకటించారు.

పెన్నానదివరద: నెల్లూరులో వేల ఇండ్లు మునక

నెల్లూరు, నవంబరు 4 : నెన్నూపడికి గా వరదలు రావడంతో నెల్లూరులోను, పరిసర ప్రాంతాలలోను దాదాపు ముప్పదు వేల ఇండ్లకు రెట్టు తగిలింది. తులో వెంకటేశ్వరపురం, గిరిజన కాలనీ, సంతపేట, తూకుమా సమీపాలలోని ఇళ్లు వేల ఇండ్లు పూర్తిగా వరద నీటిలో మునిపోయాయి. ఆస్తి నష్టం అంచనా వేయటం కూడా కష్టం. చుట్టు తరహా నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ ఆదెం వెంకటరెడ్డి నేడు వరద పీడిత ప్రాంతాలను సందర్శించారు. బాధితులను పరామర్శించారు. బాధితులకు పాలిస్తాని, అహారాన్ని వెంటనే సమకూర్చ వలసిందిగా అధికారులకు ఆయన ఆదేశించారు.

సత్రపటు, పాఠశాలల్లో బాధితులకు తాత్కాలికంగా వసతి కల్పించారు. దియ్యం కూడా సరఫరా చేస్తున్నారు. (స్టేట్స్)

—:o:—

కామన్వెల్తు పార్లమెంటరీ మహాసభ ముగింపు

న్యూఢిల్లీ, నవంబరు 4 : భారం రోజుగా ఇక్కడ జరుగుతున్న 21 వ కామన్వెల్త్ పార్లమెంటరీ మహాసభ నేడు సమాప్తమైంది.

గర్భనిరోధానికి ముక్కులో మందు చల్లే కొత్త పద్ధతి

న్యూఢిల్లీ, నవంబర్ 4 : గర్భనిరోధానికి స్త్రీలు మాత్రమే కాకుండా పురుషులు కూడా ఉపయోగించేందుకు వీలయిన "ముక్కులో మందు చల్లే" పద్ధతిని ఆలిండియా సైన్సు శాస్త్ర సంస్థ (ఏ. ఐ. ఎం. ఎస్.) లోని పరిశోధకులు కనిపెట్టారు.

సమస్యాత్మకమయిన ఈ కొత్త పద్ధతి పురుషుల్లో ఉపయోగించి నిరూపించారు. దీనివల్ల ఆరోగ్యానికి ఎలాంటి హాని కలగదని, సత్ఫలితాలు వస్తాయని డాక్టర్ కె. కుమార్, డాక్టర్ వి. పూరి, పురుషులపై ఉపయోగించి విజయం సాధించారు. మనుషులపై ఉపయోగించి పరీక్షించడం ప్రారంభం కావలసి వుంది.

ఈ పద్ధతిలో పురుషులకు ఇచ్చిన మాత్రలు లేదా సిరంజి ద్వారా ఇంజెక్షన్ లు ఇవ్వడం కాకుండా ఈ పద్ధతి ద్వారా ఉపయోగించుకోవడం ఈ పద్ధతిలోని ప్రత్యేకత. ఇదివరకే ప్రయోగాలన్నీ, అతి ముఖ్యమయినవి.

ఈ పద్ధతిని ఆలిండియా సైన్సు శాస్త్ర సంస్థ (ఏ. ఐ. ఎం. ఎస్.) లోని పరిశోధకులు కనిపెట్టారు. ఆనంద్‌కుమార్, ఆయన సహచరులయిన డాక్టర్ జి. ఎస్. ఎస్. రెడ్డి, డాక్టర్ టి. లంబర్‌పోయిన్, డాక్టర్. కె. కుమార్, డాక్టర్ వి. పూరి, పోలియన్

గంటల పంచాంగం

శ్రీ రాక్షసనామ సం. కార్తిక శుద్ధ విదియ: 1975వ సం. నవంబరు 5 బుధవారం బుధ: సు. విదియ రా. 1.11. అనూరాధ: రా. 7.50, వర్జ్యం: రా. 1.12 మొదలు 2.44 వరకు.

1975వ సం నవంబరు 6 గురువారం: గురు: శుద్ధ తదియ: రా. 11.17, నేష్ట: రా. 6.50. వర్జ్యం. రా. 2.44 మొదలు 4.19 వరకు.

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు

(1938 — 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నెరవర యప్రియము తమమనంబున కగు దా
నొనరింతు రవి సేయకునికి
పరాయణము పరమధర్మపథము కెల్లన్
(మహాభారతము)

శ్రీ రాక్షసనామ సం. కార్తిక శుద్ధ. విదియ: బుధవారం

శ్రీ ఫోర్డ్ చర్యలు

—:o:—

అమెరికా గూఢచారి సంస్థ (పి. ఐ. ఎ.)కి కావలసినంత చెడ్డ పేరు వచ్చింది. ఆ దేశంలోని కొన్ని మిలిటరీ సంస్థలవలెనే దీనికీ ఒక రకమయిన స్వతంత్రస్థాయి ఉందని కొందరు ఆరోపిస్తారు. ఈ సంస్థ "స్వాతంత్ర్యా"న్ని అమెరికా సంయుక్త రాష్ట్రాల అధ్యక్షుడు కూడా భంగపరచలేదని కూడా ఇటువంటి వారు అంటూ ఉంటారు. ప్రభుత్వం అనుమతితో, అనుమతి లేకుండా కూడానేమో విదేశాల వ్యవహారాలలో ఈ గూఢచారి సంస్థ కలుగచేసుకుంటున్నట్లు విమర్శలు తరుచు వెలువడుతూ ఉంటాయి. అమెరికా అధ్యక్షుడు శ్రీ ఫోర్డ్ ఆయనని పనిలోనుంచి తీసివేసేదాకా శ్రీ కిసింజర్ ఎక్కడ అధిపతిగా ఉండేరాయి. ఆయన నిష్క్రమణకి కారణాలు ఏమిటో ఇంకా స్పష్టంగా తెలియవు కాని అమెరికాసంయుక్త రాష్ట్రాల విదేశాంగ మంత్రి (సెక్రటరీ ఆఫ్ స్టేట్)గా హెన్రీ కిసింజర్‌కీ ఆయనకి సదేది కాదని చెప్పబడుతోంది. శ్రీ కాల్బీ సోనటానికి డా కిసింజర్ కారణంఅని కొందరు అంటున్నారు. అధ్యక్షుడు ఫోర్డ్ మరొక ఉన్నతాధికారిని కూడా డా. కిసింజర్ సలహాని అనుసరించి ఆపివేసినట్లు రాజకీయ వ్యాఖ్యాతలు చెప్తున్నారు. అమెరికా రక్షణ మంత్రి (సెక్రటరీ ఆఫ్ డిఫెన్స్) డా. జేమ్స్‌షె సింజర్ కీ. శే. జాన్ ఎఫ్. కెన్నెడీ అభిమానులలో ఒకరు. అయితే ఆయన రష్యాపట్ల మరి కొంత "ధృఢంగా" ప్రవర్తించాలని అనే వాళ్ళలో ఒకరుగా పేరు తెచ్చుకున్నారు. వియత్నాం, క్యూబాల విషయంలో కీ శే. కెన్నెడీ అనుసరించిన విధానాలని గుర్తుచేసుకుంటే ఇందులో అంతగా ఆశ్చర్యపడవలసింది ఏమీ కనిపించదు. రాజకీయాలలో 'గ్లామర్' సంపాదించుకున్న వారి విధానాలు మారినంతగా వారి కీర్తి మారదు. కాని, డా. కిసింజర్‌ని ఒక పెద్ద నాయకుడుగా ఊహించటం కష్టం. పాశ్చాత్య దేశాలలో పెద్ద నాయకుల అవసరం అంతగా ఉన్నట్టు తోచదు. విశేషమయిన ఇతర కారణాలు లేకుండా ప్రజాభిప్రాయం వత్తిడికే పెద్ద పదవులలో ఉన్నవారు తప్పుకుంటూ ఉంటారు. శ్రీ నిక్సన్ రాజీనామా చేసినప్పటికీ డా. కిసింజర్ అధికారం ఏమీ తగ్గినట్టు తోచదు. నిజంగానే ఆయన వత్తిడి ఫలితంగానే- శ్రీయుతులు కాల్బీ, ష్లెసింజర్‌లు తమ ఉద్యోగాలని పోగొట్టుకున్నట్టయితే డా. కిసింజర్ భవిష్యత్తుని ఆసక్తితో పరిశీలిస్తూ ఉండవలసి ఉంటుంది.

ఆంతరంగిక పరిస్థితిపై ఢాకా రేడియో వైఖరి

కలకత్తా, నవంబరు 4 : బంగ్లాదేశ్ రేడియో ఈ ఉదయం చేసిన మూడు వార్తా ప్రసారాలలోనూ, ఆ దేశంలో ఆంతరంగిక పరిస్థితి ఎలా ఉన్నదీ ప్రస్తావించలేదు.

మూడు ప్రసారాలు ప్రధానంగా వాతావరణం వ్యవసాయం, ఆరోగ్య కార్యక్రమాలకు విడివే వార్తలకు పరిమితమయ్యాయి.

కలకత్తా—ఢాకా నగరాల మధ్య నేటికి రెండవ రోజుగా టెలికమ్యూనికేషన్ సంబంధాలు విచ్ఛిన్నమయ్యాయి.

ఢాకా విమానాశ్రయం నిన్న మూసివేయబడిన సంగతి తెలిసిందే.

నిన్న సగంతా మూగాపోయిన బంగ్లాదేశ్ రేడియో నిన్న రాత్రి బెంగాలీలోనూ, ఇంగ్లీషులోనూ కూడా వార్తా ప్రసారాలు చేసింది. అరెస్టులను గూర్చి గాని, అయుధాల స్వాధీనం గూర్చిగాని అది ఎలాంటి ప్రస్తావన చేయలేదు.

ఢాకా విమానాశ్రయం మూసివేయబడినట్లు గాని, ఢాకాకు బయట ప్రపంచంలో టెలికమ్యూనికేషన్ సదుపాయాలు తెగిపోయినట్లుగాని బంగ్లాదేశ్ రేడియో పేర్కొనలేదు.

అధ్యక్షుని కార్యకలాపాలను గూర్చి, మంత్రుల కార్యకలాపాలను గూర్చి అది ఎలాంటి ప్రస్తావన చేయలేదు. పది నిమిషాలపాటు బెంగాలీలోనూ, ఇంగ్లీషులోనూ ఆ రేడియో చేసిన వార్తా ప్రసారాలలో వారి పేర్లే ఎత్తలేదు.

నిన్న సాయంత్రం 7—30 గంటలకు తిరిగి ఆ రేడియో పనిచేయడం ప్రారంభించే ముందు కొన్ని దేశభక్తి గీతాలు, సైనిక గీతాలు వినిపించాయి.

మాస్కో వైఖరి

మాస్కో, నవంబరు 4 : బంగ్లాదేశ్‌లో సైనిక అధికారులు కొత్తగా తీసుకున్న చర్యలను ఎలాంటి వ్యాఖ్యలేయకుండా సోవియట్ యూనియన్ నిన్న ప్రచురించింది.

ఢాకాలో అధ్యక్షుని భవనాన్ని సైనికులు చుట్టుముట్టారని పాశ్చాత్య వార్తాసంస్థలు ప్రచురించిన వార్తలను టాస్ ఉటంకించింది. అగస్టు నెలలో సైనిక తిరుగుబాటు పద్నాలు దరిదాపులా శ్రీ ఖాందాకర్ ముస్తాక్ అహ్మద్ అధ్యక్షులయ్యారని మాత్రం పేర్కొన్నది.

శ్రీనగర్‌లో అగ్ని ప్రమాదం: అరుదయిన వస్తువుల నష్టం

శ్రీనగర్, నవంబర్ 4 : శక్కడి పారిశ్రామిక ప్రదర్శనలో నిన్న జరిగిన అగ్ని ప్రమాదంలో అరువందల సంవత్సరాల నాటి అరుదయిన ఆక్రోట్ మొగ్గ, 13 కొమ్ముల దుప్పి తలకూడా పరంరామ ప్రీతి అయినాయి.

రెండున్నర అడుగుల పొడవు, రెండు అడుగుల వెడల్పు ఉన్న దుప్పి తలని 1970—71లో బుడాపెస్ట్‌లో జరిగిన అంతర్జాతీయ వస్త్రప్రదర్శనలో భారతదేశం తరపున ప్రదర్శించారు.

శక్కడి పారిశ్రామిక ప్రదర్శనలో నిన్న జరిగిన ప్రమాదంలో 13 స్టాల్స్ భస్మీపటలమయినాయి. ఈ స్టాల్స్‌లోనే ప్రాచీన వస్తువులను, అరుదయిన వస్తువులను ప్రదర్శించారు. అగ్ని ప్రమాదంవల్ల నష్టం 25 లక్షల రూపాయల వరకు వుంటుందని అనుకొంటున్నారు. రాష్ట్ర అటవీశాఖ స్టాలుకు, విద్యుత్ అభివృద్ధి సంస్థ స్టాలుకు విపరీతమయిననష్టం వాటిల్లింది. అటవీశాఖవారు గత 50 ఏండ్లుగా సేకరించిన కలప మచ్చులు నుసిఅయినాయి. రాష్ట్ర హస్తకళలబోర్డు, పారిశ్రామిక అభివృద్ధి సంస్థ, భారతీయ టెలిఫోన్ ఇండస్ట్రీస్, భాదీ గ్రామీణ పరిశ్రమల సంస్థ, స్టేట్‌బ్యాంకి వారి స్టాల్సు కూడా దగ్ధమయినాయి.

చైనా, పాక్‌లతో భారత్ సంబంధాలు : ఇరాన్ విదేశాంగ మంత్రితో చవాన్ చర్చలు

టెహరాన్, నవంబర్ 4 : పాకిస్తాన్, చైనాలతో భారతకు గల సంబంధాలు, యిటీవలి పరిణామాలు ఉపఖండ్య బంగ్లాదేశ్‌లో పరిస్థితి గురించి భారత్, ఇరాన్ విదేశాంగ మంత్రులు నిన్న రెండు గంటలపాటు జరిపిన సంభాషణల్లో ప్రధానంగా చర్చించినట్లు వెల్లడయ్యింది.

భారత విదేశాంగ మంత్రి శ్రీ వై. బి. చవాన్ టర్కీ నుండి ఆదివారం నాడు యిక్కడకు వచ్చారు. పశ్చిమ ఆసియాలోని పరిస్థితి గురించి, సింధుశాఖ దేశాలలోని పరిస్థితి గురించి శ్రీ చవాన్ ఇరాన్ విదేశాంగ మంత్రితో చర్చలు జరిపారు.

పాకిస్తాన్‌తో చైనాతో భారత్ స్నేహ సంబంధాలు కలిగి వుండాలని ఇరాన్ అత్యంత పడ్డాన్ని భారత్ హర్షిస్తున్నదనీ, అయితే యీ రెండు దేశాలతో స్నేహానికై భారత్ జరుపుతున్న కృషి అంతగా ఫలించటం లేదని ఇరాన్ విదేశాంగ మంత్రికి శ్రీ చవాన్ వివరించారు.

సిమ్లా ఒప్పందం తరువాత భారత్ ఉపఖండంలో మామూలు పరిస్థితి సాధనకై భారత్ జరుపుతున్న కృషి గురించి శ్రీ చవాన్ వివరించారు. శ్రీమతి మిసెస్ భుట్టో ఇప్పుడు టెహరాన్‌లో ఉన్న విషయం గమనార్హం.

భారత్—చైనా సరిహద్దులో యిటీవల జరిగిన సంఘటనను కూడా ఇరువురు నాయకులు చర్చించారు.

ఈ ప్రాంతంలో గల దేశాలకు ఉమ్మడి మార్కెట్లు ఏర్పాటు ప్రతిపాదన గురించికూడా యీ చర్చల్లో ప్రస్తావనకు వచ్చింది. ఈ ప్రాంతంలో దేశాలు యీ అంశంపై ఒక అంగీకారానికి వస్తే భారత్ దీనిని గురించి సానుభూతితో పరిశీలిస్తుందని భారతప్రతినిధులు తెలియజేశారు.

భారత ప్రధాని ప్రత్యేకదూత శ్రీ మహమ్మద్ యూనస్ నిన్నరాత్రి టెహరాన్ చేరుకుని శ్రీ చవాన్‌ను కలుసుకున్నారు. ఆయన ఇరాన్ నాయకులను కూడా కలుసుకుంటారు.

నేటికాల శ్రీ జహాన్ యిక్కడి నుండి బయలుదేరి ఆబూదాబీ, కువైట్ మీదుగా ఆబూదాబీ చేరుకుంటారు.

ఆదివారం రాత్రి తన గౌరవార్థం చేసిన ఒక విందులో శ్రీ జహాన్ ప్రసంగిస్తూ భారత్, ఇరాన్‌లు యిప్పుడున్న పరిస్థితిలో పరస్పరం స్నేహపూర్వక సంబంధాలు నెలకొల్పుకోవడం తప్పదని అన్నారు.

—:o:—

పొదలలో స్త్రీ శవం

హైదరాబాద్, నవంబరు 4 : కుకట్‌పల్లి గ్రామానికి ఒక కిలో మీటరు దూరములో ఉన్న పొదల్లో గుర్తు తెలియని స్త్రీ శవం నిన్న కనిపించింది. ఆ స్త్రీ వయస్సు 25 సంవత్సరాలు ఉంటుంది.

ఆమె చేతులు కట్టివేయబడి ఉన్నాయి. మెడ చుట్టూ వస్త్రపు ముక్క బిగించి ఉంది. ఇది హత్యగా పోలీసులు భావిస్తున్నారు.

—:o:—

సుప్రీం కోర్టుకు కొత్త న్యాయమూర్తి

న్యూఢిల్లీ, నవంబర్ 4 : రాజస్థాన్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీప్రకాశ్ నారాయన్ సింఘాల్‌ను సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమించారు. ఈ నియామకం నవంబర్ 6 నుంచి అమల్లోకి వస్తుంది.

విశేషం

5-11-1975 బుధవారం

శ్రీ సం. 1897 కార్తిక మాసం 14

★ మేషం:— కొందరుబంధువులు మిమ్మల్ని యీ రోజు చేరుదురు ప్రయత్నిస్తారు. పనులు సిద్ధిస్తాయి.

★ వృషభం:— కుటుంబంలోకి అభివృద్ధి ఉంది. ఉద్యోగం బాగుంటుంది. ప్రయాణాలు ఫలిస్తాయి.

★ మిథునం:— ఆదాయపన్నులు మీద పాలు కలుగుతాయి. ఆదాయం కొరకు వ్యయం చేస్తారు.

కర్కాటకం:— మిమ్మల్ని అభిమానించు వ్యవహారాల్లో అభివృద్ధిని సాధిస్తారు. ప్రయాణాలు బాగుంటాయి.

• సింహం:— మీ కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది.

★ కన్య:— వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. ప్రయాణం ద్వారా కార్య సాధన చేయగలరు.

★ తుల:— గృహపు వ్యవహారాలు లాభిస్తాయి. కుటుంబ కార్యక్రమాలు బాగుంటాయి.

★ వృశ్చికం:— అన్ని వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. బంధు మిత్రులను కలుసుకుంటారు.

★ ధనుస్సు:— మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. వ్యతిరేకమైన వార్తలను వింటారు.

★ మకరం:— ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలించగలవు.

★ కుంభం:— ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. పుణ్యకార్యాలు చేస్తారు. ప్రయాణాలు బాగుంటాయి.

★ మీనం:— మీ కార్యక్రమాల్లో అనుకూలత లభిస్తుంది. మాతవ వ్యవహారాలు బాగుంటాయి.

— మహేష్

చిత్రవిచిత్రం

నెల్లూరులో నందమూరి

నెల్లూరు జిల్లాలోని ఉదయగిరి, కావలి, కొత్తపట్నం, పెనుమూరు, పొదలకూరు, ఆత్మకూరు ప్రదేశాలు అన్నీటిలో 18వ తేదీ నుండి 21వ తేదీ వరకూ ప్రత్యేక శిబిరాలలో నిర్వహించారు. నేనుమద్దైన ప్రత్యేక ప్రదర్శనలు ఆయా ప్రదేశాలలో ఆ ఎనిమిది రోజులు ఎంతో చోకగా జరగడమేగాక ఆయా ప్రదేశాలలో, నందమూరి నాయకత్వాన జనము, మంజుల, సత్యనారాయణ, అల్లురామలింగయ్య, రమాప్రభ, నాగేష్, కారణ, ఇత్యాది నటీనటులు ముఖ్యమైనవారల్లో పాల్గొనగా

దర్శకులు దాసరి నారాయణరావు సలహాలతో, కన్నెగంటి రమేశ్ కెమెరా పర్క్ చేస్తుంది. ఆదిత్య చిత్రవారి "మనుషులంతా ఒక్కటే" చిత్రానికి సంబంధించిన ముఖ్యమైన సన్నివేశాలు చిత్రీకరించబడ్డాయి.

నందమూరిగారు వచ్చారనే వార్త అందిన వెంటనే తిరునాళ్ళకు వెళ్ళినట్టు అభిమానులు గుంపులు, గుంపులుగా ప్రోగయ్యారు. ఆయా ప్రదేశాల్లో, నటరత్నతోబాటు తమ అభిమాన నటీనటులు జమున, మంజుల, సత్యనారాయణ, అల్లురామలింగయ్య, రమాప్రభ ముప్పుటవాళ్ళని చూసి అవధులు దాటిన ఆనందంతో జేజేలు కొట్టారు అక్కడి కరుదెంచిన ప్రేక్షకమహాశయులు.

ఎన్నో వత్తరాలు గడుస్తూ వస్తున్నా, నటరత్నగారిన్కి గల అభిమానులు అధిక సంఖ్యలో వుండడమంటే అది వారి అవిరళ కృషికీ, వారి అసమాన నటనానైపుణ్యానికి ప్రత్యక్ష నిదర్శనం. కలియుగ దైవం మన తారకరామయ్య అంటూ కొన్ని లక్షలమందిచే కొనియాడబడడం అందరికీ అభ్యసయ్యేదీ కాదూ, సాధ్యమంతకన్నా కాదు.

ఆర్టు డైరెక్టర్ రాజేంద్రకుమార్ సమర్పిస్తున్న ఈ చిత్రంలో ఎన్. టి. ఆర్. క్రొత్త పాత్రలో దర్శన మిచ్చి, అభిమానులకు మరింత సన్నిహితుడవుతారన్నదంలో సంశయం లేదు.

— శ్రీనివాస్.

చిత్రసమీక్ష

తోటరాముడు

అన్యాయాలు, అక్రమాలకు పాల్పడి ఇతరుల వోళ్ళుకొట్టి డబ్బు గడించి జఖర్దస్తీ జెలాయించే పూరి పెత్తందారు తిరగబడి అతని ఆటలు కట్టించిన యువకుని కథం.ది. ధనమదం, అహంకారంతో వున్న ఆ పూరి పెత్తందారు ఎవ్విళకలో వాడి పోయి, ఆ కక్షలో తన ప్రత్యర్థి, వర్సంచేని హత్యచేసి గవర్నర్‌గా పాతిపెట్టింది. అతని స్థానంలో తాను మళ్ళీ ఎన్నిక కావడానికి ఎన్నాపోలు చేస్తాడు. ఈ పెత్తందారు కుట్రలకు అడ్డు తగులుతాడు తోటరాముడు. ఒకప్పుడు పొంచి స్థితిలో వున్న తన కుటుంబం ఈ పెత్తందారు ఆక్రమానికి గురిలయి చితికి పోయిన విషయం తెలుసుకున్న తోటరాముడు పెత్తందారు ఆటలు కట్టించడానికి పూనుకుంటాడు. తన పనులకు అడ్డుగావున్న తోటరాముడిని తన దారి నుంచి తప్పించడానికి రకరకాలుగా పెత్తందారు, తోటరాముడిపై ఛార్జాలు వేయిస్తాడు. సుపిరీ ఎంగారు ఎగ్రదన్ని తాను అనురించి, ఆ ధాంగరుపం తోటరాముడిపై పేరుపడ్డ చివరకు పెత్తందారు కుట్రలు అడ్డు తగులుతాడు తోటరాముడు. ఒకప్పుడు పొంచి స్థితిలో వున్న తన కుటుంబం ఈ పెత్తందారు ఆక్రమానికి గురిలయి చితికి పోయిన విషయం తెలుసుకున్న తోటరాముడు పెత్తందారు ఆటలు కట్టించడానికి పూనుకుంటాడు. తన పనులకు అడ్డుగావున్న తోటరాముడిని తన దారి నుంచి తప్పించడానికి రకరకాలుగా పెత్తందారు, తోటరాముడిపై ఛార్జాలు వేయిస్తాడు. సుపిరీ ఎంగారు ఎగ్రదన్ని తాను అనురించి, ఆ ధాంగరుపం తోటరాముడిపై పేరుపడ్డ చివరకు పెత్తందారు కుట్రలు అడ్డు తగులుతాడు తోటరాముడు ఎలా బయట పెట్టింది క్లైమాక్స్‌గా తెరపై తుంది.

శ్రీధర్, కృష్ణ కంబైన్స్‌వారు నిర్మించిన ఈ చిత్రంలో తోటరాముడి పాత్రలో కృష్ణ నటన ప్రేక్షకులను అలరిస్తుంది. పెత్తందారు పాత్రను త్యాగరాజు పోషించారు. (ఎం.బి.రెడ్డి, కె. వి. మం, సత్తి రంగారావు, కుమారి మంజుల, బాలకృష్ణ, చిట్టిబాబు, సిందురిలాల్ ఇతర పాత్రలు పోషించారు. సత్యం సంగీత సారథ్యంలో సుకేశ, ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం పాడిన "హే బంగారుతల్లీ చిలకా! నలుగురిలో పాట మధురంగా వుంది. పాటలు శ్రీశ్రీ రచించారు. సి. ఎస్. ప్రకాశ్ విస్తరించిన కొన్ని దృశ్యాలు మనోహరంగా వున్నాయి. జి. డి. ప్రసాదరావు, కోటయ్య మాస్టర్ వారల నిర్మించిన ఈ చిత్రం దర్శకుడు బి. వి. ప్రసాద్ నిడివి : నవయుగ.

—గం. వి.

వెంకటగిరి తాలూకాలో భారీవర్షాలు

వెంకటగిరి, నవంబరు 4 : వెంకటగిరి నియోజకవర్గంలో స్థానిక రెవిన్యూ డివిజనులో అక్టోబరు 26వ తేదీ నుండి 28వ తేదీ వరకు మూడు రోజులలో 202 మిల్లీ మీటర్ (8 అంగుళాలు) వర్షం కురిసింది. ఈ వర్షపు ధారా తాలూకాలో సుమారు 57 శాతం చెరువులు నిండినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఎంతో పొలాలు నీట మునిగి పోయినట్లు రైతులు భావిస్తున్నారు.

కుల ప్రాతిపదిక

ఆర్యా! "కుల ప్రాతిపదిక" శీర్షికలో శ్రీ సాంబుగారి వ్యాసంపై 25వ తేదీ పత్రికలో శ్రీ అంగేరి భాలబ్రహ్మణ్యంగారు వెలిబుచ్చిన భావాలు సమంజసంగాలేవు.

కుల వ్యవస్థ నిర్మూలనపై మండిగాక అడుగు మండి ప్రారంభించవలయునని, కుల వ్యవస్థను రద్దు చేసి, ధనిక — బీద రెండు వర్గాలనే పాటించాలనేది సాంబుగారి వ్యాససారాంశం.

కుల వ్యవస్థ నిర్మూలనపై చేయుచున్న కులాంతర, వర్ణాంతర వివాహాలు, కులముల మూసించు పేర్ల వినర్జనాలు ముప్పుగు ప్రయత్నాల మహోన్నతమును పైపై కొమ్ములు కొట్టి నాశనము చేయదలచినట్లున్నది. కొమ్ములు ఎప్పిసార్లు ఖండించిన అంతకు ఇబ్బడి ముబ్బడిగా చిగుళ్ళు తొడిగి అభివృద్ధి చెందుతుండేకాని వెట్టు నాశనము కాదనే సంగతి విజ్ఞులకు తెలుసు.

కుల వ్యవస్థ నిర్మూలన కార్యక్రమం విద్యాశాల నుండే ప్రారంభం కావాలి, నేటి విద్యార్థులే రేపటి పౌరులు, నాయకులు మంత్రులు కూడా కాన వారిలో కులతత్వ భావాలు ఏర్పిస్తే, రెండు దశాబ్దాలకాలంలో దేశంలో కులతత్వం రూపుమాసిపోతుంది. కాపున విద్యాశాఖలో ఈసు శాసనాల ద్వారా హాజరు పట్టీలలో, అడ్మిషన్ ఫారాలలో, కులము, మతము, అనుపదాలను తొలగించి, అందరిని భారతీయులుగా గుర్తించాలి.

వారి రెండవ వాదంలో "ఒక పారి జనుడు తోటి అగ్రజాతి వానితో సమానంగా తిన్నిపై కూర్చొన గల్గుతున్నాడా?" అని ప్రశ్నించారు. ఎందుకు కూర్చొనడం లేదు ? నేటి దైనందిన కార్యక్రమములో అన్ని వర్ణములవారు సమాన గౌరవము పొందుచున్నారు (హరిజనుడనే కారణంతో ఎవ్వరిని ఏ ఆఫీసులోను క్రింద కూర్చోపెట్టడంలేదుగదా?) పైగా వారిని తమ సహచరులుగా గుర్తించి, గౌరవిస్తున్నారు. ఈ విషయం శ్రీ "అంగేరి"గారు గుర్తించక పోవడం శోచనీయం. కొన్ని కులాలకే ప్రత్యేక సౌకర్యములు కల్పించుచున్నందున ప్రస్తుత సమాజంలో చాలమంది తమ కులాలను మార్చుకొనుటకు లాభకరము పడుచుండుట ప్రత్యేక సౌకర్యములు తమ భవిష్యత్తుపైవారు శాశ్వతమనా తాము అట్లాగే యుండుటకు ప్రయత్నించుచుండుట ప్రతి దినము పత్రికల వార్తలలో చదువుచున్నాము. ఇదే దేశభవిష్యత్తుకు మంచిదికాదు.

ఇటీవల మన ప్రధాన మంత్రిగారు సమాజంలో ప్రత్యేక కులాలు ప్రత్యేక వారు నిర్మించడం తమకు సమ్మతంకాదని సెలవిచ్చారు. హరిజన విద్యార్థి కార్యావరణంతో నీవు దయచేయడంవల్ల ధన్యుడ నయాను. నీదయ సంపూర్ణమునాపాలిన అదృష్టవంతుడను. నీ దర్శనంవల్ల పుణ్యాత్ముడ నయాను.

గుణా బహువిధా: ప్రాప్తా:
తవసందర్శనాన్మయా
సత్యేన వదనే బ్రహ్మన్!
తీర్థ్యనామం మహాత్మన్: 33
శ్రుతం మదూనమహోత్మా
రాచేణవ మహాత్మా
సరస్వ్యా: ప్రాప్తమనుత
త్రుతాస్తే బహుగుణా: 34

అంటేనాం. నీదర్శనంవల్ల ఉత్కృష్టమైన గుణాలన్నీ నాకు సంక్రమించినట్లు భావిస్తాను. ఉత్కృష్టగుణాలైన సత్యంతో బుద్ధిమంతులైన రాచుకర్ణ జనంలో ఈ యుద్ధానికి రావడం, నీకు సన్నుకు సంబంధించిన అన్ని నిర్ణయం నా అధ్యక్షతను జరుగుతున్నాయి. మహామునులకు కూడా నీ తపస్సు కన్నా నీకు ఎలుంటిని చెయుకున్నాను.

(సశేషం)

లేఖలు

సంపుంవారు కూడ హరిజనులకు ప్రత్యేక హోట్లలు ప్రత్యేకవాదలు నిర్మించు పద్ధతికి తమ తీవ్ర విరసన తెల్పినారు కాన నిజం తెలిసినవారు సమాజ పరిస్థితులు గమనించి కులానికి ఆర్థిక స్థితిగతులకు ముడిపెట్టక, సమాజంలోని ప్రజలందరిని ధనిక—బీద అను రెండు వర్గములుగా మాత్రమే విభజించి, ఏ కుంటవాలైన ధనికులైనచో ప్రభుత్వ సహాయమునకు అనర్హులగును, బీదవారైనచో అర్హులగను గుర్తించి, కులమల వివక్షత లేకుండ ఆర్థికముగా వెనుకబడియున్న ప్రజలందరికి సమానావకాశములు కల్పించడం ద్వారా సువిశాల మానవతా దృష్టితో, ఎల్లరును ప్రేమించ నేర్చుకోవాలనే గాంధిజీ ఆకాంక్షను సఫలీకృతం చేయువలసినదిగా అర్థించుచున్నాను.

బత్తుల వెంకటరామిరెడ్డి, బిల్లాగ్రంధాలయ సంస్థ సభ్యుడు, గుత్తి, అనంతపురం జిల్లా.

రైతుల ఇబ్బందులు

ఆర్యా ! రైతుకు అందులోనూ పశ్చిమ గోదావరి, తణుకు తాలూకా రైతులకు విద్యుచ్ఛక్తి మార్చి, ఏప్రియల్, మే, జూన్ మాసములలోమాత్రమే ఎక్కువగా అవసరమైయున్నది. కాని మూడు, నాలుగు సంవత్సరములనుండి ఆ నెలలలోనే కొరత ఏర్పడినవని లోజుకు 4 గంటలో, 3 గంటలో సరఫరాచేసి తికిపివేయుచున్నారు. ఆ విధముగా రైతుకు సరఫరా నిరుపయోగమగుచున్నది.

రైతులు కట్టిన ఏస్యువల్ మినిమమ్ విద్యుత్ సబ్సిడీని నిల్వయున్న సందర్భములో వాటి కరెంటు నిల్లుంచు ఎత్తుట్టు చేయుటకు బద్ధకించి మిన్నా మరచేత ఫైసలో బిల్లు కట్టించిన సందర్భములనేకములు.

మేము సుమారు 12 సంవత్సరాల ముందునుండి 10 హా. ప. మోటారు పంపుసెట్టులో కరిగిదుయుండును. 9 వ నెలలో మాకు ఎ. ఇ. గారినుండి ఒక నోటీసు వచ్చినది. దానిలో 10 వ నెలా భరుకు పవర్ కెపాసిటర్‌ను బిగించనిచో నష్టము చేయుదురుమనిని. దానిపై మేము 3. కె. వి. ఎ. ఆర్. కెపాసిటరును బిగించి తిపి 18—10—75వ తేదీ 4 కె.వి.ఎ.ఆర్. ను బిగించనిచో 11 వ నెలాభరుకు సరఫరా నిలుపుచేయుదు మనియున్నది. ఆ పరిస్థితిలో రైతులు ఏమి చేయవలెనో ఆలోచించగోర్తాను.

కొందరు గ్రామ సోల్వర్లు డీజిలు తీయుటకు ఇష్టపడి రాత్రిపూట పనియున్నట్లు వాసి వారందరు కుట్ర పన్నుచున్నారు. దానికి తగ్గట్టు మోర్లో నక్కస్తై రాటిపిందులు రేట్లు పెచ్చింపు బాట.

మా ఇబ్బందులను గమనించి నిబ్బందిలోనున్న ఈ నిర్లక్ష్య రైతుకిని పెద్దలోల మా రైతులోకమును పైకి ఇక్కట్లనుండి రక్షించి రైతు పురోభివృద్ధికి తద్వారా దేశపురోభివృద్ధికి తోడ్పడుదురని ప్రభుత్వమువారిని కోరి ప్రార్థించుచున్నాను.

—వేడిపాటి, రైతు, అర్జునుడుపాలెం, న. గో. జి.

పెన్నెల విరియాలంటే

ఆర్యా ! పెట్టవారికి వింతనవారి పేరాలని, సమాజవేదనలు పుష్కలంగ బడుతున్నాయని, ఆత్యయిక పరిస్థితిలో నీనులందిందు చేస్తున్నా, అవి విద్యారంగం పై అడుగులెడుతున్నాయోమోనను ఆశతో ఎందరో ఎదురుచూస్తున్నారన్నది నిర్వివాదం. విద్యార్థులకై వివిధ పథకాలకై ప్రభుత్వం ప్రయత్నిస్తోందో, విద్యా రంగాన్నే జీవిత రంగంగా భావించే జీవనాలకై కేవలం భవనాలనే నిర్మించాల్సిన అవసరం లేదు. విద్యాప్రమాణాల పెంపుదలకై విద్యా బోధకుల జీవన ప్రమాణాల పెంచితే చాలు. యాజమాన్యాలచేత నిర్వహించబడే విద్యాసంస్థల్లోనే, వేతనాల, కార్యక్రమ నిర్వాహకాల్లో, క్రమబద్ధ పాత్ర నిర్వహిస్తే సరిపోతుంది. స్వార్థం విపులంగా విహరిస్తున్న యాజమాన్యాలను, పాలనా యంత్రాంగాలను ప్రభుత్వం పరిశోధిస్తే ఫలితం కల్గుతుంది. ఎందరి జీవితాల్లోనో వెన్నెల విరుస్తుంది.

—ఎం.వి.బ్రహ్మానందం, ఇన్నూరివారిపిఠి, పాలిపేట, తెనాలి.

ప్రా. పం ఆలస్యాలు

ఆర్యా! నేను స్థానికంగా పున్న రత్నం టాకీస్, లిలామహల్ అనే సినీమా థియేటర్సులకి సుమారుగా 1961 నుండి 1964 వరకు పని చేశాను. అప్పట్లో ప్రెసిడెంట్‌ఫండు క్రింద నా జీతంలో కొంత మినహాయింపు జరిగేది. సదరు పైథియేటర్సులో నేను మానివేసి ఇప్పటికిసుమారు పది సంవత్సరాలైంది. అప్పటి నుండి నేటి వరకు ప్రెసిడెంట్‌ఫండు వస్తోంటే ఏ ఇతర సంస్థలోను పనిచేయడంలేదు. నాకు రావలసిన ప్రెసిడెంట్‌ఫండు కొరకై ప్రెసిడెంట్‌ఫండు కమీషనర్, హైదరాబాద్ వారికి ఎన్నోసార్లు ధరఖాస్తులు పెట్టుకున్నాను, వారినుంచి నేటి వరకు యిప్పటికి సుమారు పదిసంవత్సరాలైనా ఎట్టి ప్రత్యుత్తరంగానీ, నాకు రావలసిన సొమ్ముగాని రలేదు.

